వర్షాలకు కొట్టుకుపోయిన వంతెనలు

- ఆగిన రాకపోకలు
- తగ్గిన విద్యార్థుల హాజరు శాతం

ప్రజాశక్తి- సోమల

మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిత్యం కళాశాల పని దినాలలో మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు 140 మందికి పైగా కళాశాలకు హాజరవుతూ ఉంటారు. సోమల మండలంలో సోమల ఇరికిపెంట ఎస్.నడింపల్లి, నెల్లిమంద, 81 చిన్న ఉప్పరపల్లి, నంజంపేట, ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మగారిపల్లి పంచాయతీల నుండి విద్యార్థులు కళాశాలకు విద్యాభ్యాసం కోసం వస్తారు. గత శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా సోమల నుండి నంజంపేట మార్గమధ్యంలోని జీడి రేవుల వంకపై తాత్కాలిక మట్టి వంతెన కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో 81 చిన్న ఉప్పరపల్లి, నంజంపేట, ఆవులపల్లి, పెద్దఉప్పరపల్లి, అన్నెమ్మగారిపల్లి, పేటూరు పరిసర ప్రాంతాల పంచాయతీలలోని గ్రామాల నుండి వచ్చే కళాశాల విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఆటోలకు అధిక రుసుం చెల్లించి రాలేక పోవడంతో కళాశాలలో హాజరు శాతం పూర్తిగా పడిపోయింది. గురువారం కేవలం 57 మంది మాత్రమే విద్యార్థులు కళాశాలకు హాజరయ్యారు. మిగిలిన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక నిలిచిపోవడంతో కళాశాలకు హాజరు కావడం లేదని కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ తెలిపారు. కళాశాలకు వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని దూరప్రాంతాల వారు రవాణా సౌకర్యం లేక రాలేకపోతున్నారని దీనివల్ల విద్యార్థులకు తరగతులలో పాఠ్యాంశాలు వినే సౌకర్యం లేక వెనకబడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు నాయకులు రాకపోకలను పునరుద్ధరించి కళాశాలకు విద్యార్థులు ఇచ్చే విధంగా వాహనాలు తిరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా పుంగనూరు ఆర్టీసీ డిపో వారు ప్రజల కష్టాలు గుర్తించి సోమల నుండి పెద్ద ఉప్పరపల్లి వెళ్లే రోజువారి బస్సు సర్వీసులను సదుం, నడిగడ్డ, చెరుకువారిపల్లి, గాంధీనగర్, శీలంవారిపల్లి, నంజంపేట మీదుగా పెద్దఉప్పరపల్లికి సర్వీసులు నడుపుతున్నారు. దాదాపు 40 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ప్రయాణికులకు సేవలను అందిస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నో సంవత్సరాలుగా ప్రతి ఏడాది వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు గార్గేయ నది ఉపొంగడం చెన్నపట్నం చెరువు మొరవపోవడం ఇతర చిన్న చిన్న చెరువులు మొరవలు పోవడం కారణంగా వంకలు వాగులపై నిర్మించిన తాత్కాలిక మట్టి వంతెనలు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోతూనే ఉన్నాయి. శాశ్వత వంతెన నిర్మాణాలు చేపట్టాలని ఆరు పంచాయతీలకు చెందిన ప్రజలు కోరుతూ ఉన్నా అటు అధికారులకు ఇటు నాయకులు చెవికి ఎక్కిన పాపాన పోలేదు. ఇప్పటికైనా కూటమి నాయకులు నేతలు ప్రజల కష్టాలు గుర్తించి శాశ్వత వంతెన నిర్మాణాలు చేపట్టాలని ఆరు పంచాయతీలకు చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రమాదకరంగా ప్రవహిస్తున్న జీడిరేవుల వంకపై ద్విచక్ర వాహనాన్ని తోసుకువస్తున్న దృశ్యం

ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ఆవులపల్లె సీతమ్మ చెరువు మరవ నీటి ఉధృతిలో వెళుతున్న బస్సు

మళ్లీ కొట్టుకుపోయిన వంతెన రోడ్డు

విజయపురం (నగరి): నాలుగురోజుల క్రితం నదిలో నీరు పారడంతో వంతెనపై రోడ్డు కొట్టుకుపోగా అధికారులు హుటాహుటిగా బురదమయంగా మారిన రోడ్డుపై మట్టివేసి కప్పేశారు. అయితే రెండు రోజులకే మళ్లీ పెద్దఎత్తున నీరు పారడంతో వేసిన మట్టి కనిపించకపోగా రోడ్డు మరింతగా ఛిద్రమైంది. దీంతో శాశ్వత పరిష్కారం చూపందే ఈ సమస్య పరిష్కారం కాదని తేటతెల్లమైంది. ఇకనైనా సమస్యకు శాశ్వత పరిష్కారంగా వంతెన సిద్ధం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సంతపేట లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

చిత్తూరు అర్బన్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో సంతపేట లోతట్టు ప్రాంతాలను గురువారం కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పరిశీలించారు. సంతపేటలో వర్షపు నీరు రోడ్డుపైకి రాకుండా మళ్లించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటిని మళ్లించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన తాత్కాలిక పైపు కల్వర్టరును పరిశీలించారు. నీటిమట్టం తగ్గినా.. మరింత తగ్గించేందుకు రహదారికి ఇరువైపులా కాలువల్లో అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. జేసీబీ వెళ్లలేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పద్ధతుల్లో కాలువలను తీయించాలన్నారు.

సంతపేట వరద నీటిని పరిశీలిస్తున్న నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రభుత్వ సంస్థలను కాపాడుకుందాం

ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభలో భాను కృష్ణషాలో

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

కేంద్ర, రాష్ట్ర పాలకుల పాలసీ ప్రైవేటీకరణాన్ని, ఐక్య ఉద్యమాలతో దానిని అడ్డుకొని ప్రభుత్వ సంస్థలను కాపాడుకుందాం అని పలువురు వక్తలు ఏపీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ 13వ మహాసభ సందర్భంగా పిలుపునిచ్చారు. తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో (ఆర్‌టీసి) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 13వ మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐఆర్టీడబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.భాను కృష్ణషాలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌ల అమలు సీఐటీయూ ప్రతిఘటనతోనే ఆలస్యమవుతుందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా కేవలం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రమే ప్రభుత్వ రవాణా సంస్థ ఆర్టీసీ బలంగా ఉందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రవాణా రంగంలో బహుళ జాతి కంపెనీలను ప్రవేశపెట్టి అభివద్ధి పేరుతో ధ్వంసం చేస్తుందని విమర్శించారు. పొల్యూషన్ కంట్రోల్ పేరుతో ఎలక్ట్రికల్ బస్సులను తీసుకువచ్చిన కేంద్రం, వాటిని ప్రభుత్వ సంస్థలకు అప్పగించకుండా 20 వేల కోట్లు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి బస్సులు కూడా అప్పగించడం శోచనీయమన్నారు. ఆర్టీసీ సంస్థకు టోల్ టాక్స్ మరో ప్రమాదంగా మారిందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినా సమస్యల పరిష్కారం మాత్రం ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారిందని విమర్శించారు. ఇటీవల కాలంలో రెగ్యులర్ రిక్రూట్మెంట్లు కనుమరుగయ్యాయని అసంఘటిత కార్మిక సంఖ్య పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటర్ వ్యక్తులతో కుమ్మక్కై చంపేస్తున్నాయని, ఆర్టీసీని రక్షించుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రభుత్వ రవాణా సంస్థను కాపాడుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన చేస్తామని, మరోసారి నవంబర్ 23వ తేదీన జాతీయ కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని, ఇందులో భవిష్యత్తుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆంగ్లంలో సాగిన ఆయన ప్రసంగాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్ప రెడ్డి తెలుగులో అనువదించి కార్మికులకు వివరించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ రవాణా రంగం స్తంభిస్తే దేశం స్తంభిస్తుందన్నారు. స్టేట్ ట్రాన్స్పోర్ట్ లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎలక్ట్రికల్ బస్సులు ప్రోత్సహిస్తూ ఆర్టీసీలను కుదేలు చేస్తున్నారని, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పందుతున్న ప్రైవేటు శక్తులను ఎదుర్కొన్న చరిత్ర సీఐటీయూకి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకునేందుకు కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించి పాలకొలను నిలదీసి సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ ఎంప్లాయిస్ సంఘం, ఎస్‌డబ్ల్యూఎఫ్ భావనలు వేరైనా సంస్థ పరిరక్షణకు ఐక్యంగా పోరాడుతామన్నారు. కార్మిక సంఘాలను విడగొట్టేందుకు పాలకులు కుట్ర చేశారని, ప్రభుత్వం విలీనానికి ముందు ఎనిమిది సంఘాలు ఉన్న ఆర్టీసీలో విలీనం తర్వాత 32 సంఘాలు ఏర్పడడం ఇందుకు నిదర్శనమన్నారు. సంఘాలు విచ్ఛిన్నమయ్యే కొద్ది యాజమాన్యానికి శక్తి పెరుగుతుందని, ఇది సంస్థ నిర్వీర్యానికి పునాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తిని సమర్థిస్తాం, కానీ సిబ్బందిపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, అందుకు తగ్గట్టుగా మూడు వేల కొత్త బస్సులను, 10వేల మంది సిబ్బందిని భర్తీ చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, ఆర్టీసీ సంస్థను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు సాగిద్దామని, అందుకు తాము సిద్ధమని ప్రకటించారు. ఈ సమావేశంలో ఏఐటిడబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముజీఫర్ అహ్మద్, కార్యదర్శి వివిఎస్.రావు, టిఎస్ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య, శ్రామిక మహిళా కన్వీనర్ సీతాలక్ష్మి, సిఐటీయు జిల్లా అధ్యక్షులు జయచంద్ర, ఉపాధ్యక్షులు జిబి సుబ్రహ్మణ్యం, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పరుశురాం, భాస్కర్, శివకుమార్, అజం ఖాన్, దినకరన్, ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

మహాసభ వేదికపై మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

పన్ను చెల్లింపుదారులు అప్రమత్తంగా ఉండాలి

ఫోన్ పే, గూగుల్ పే పన్నులు చెల్లించొద్దు: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పన్నులు చెల్లించాలని ఫోన్ చేసే సైబర్ నేరగాళ్ల పట్ల పన్ను చెల్లింపుదారులు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. ఇంటి ఆస్తి పన్నులు చెల్లించాలని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పన్ను చెల్లింపుదారుల వివరాలు చెప్పి ఫోన్ పే, గూగుల్ ప్లే ద్వారా డబ్బులు చెల్లించాలని మోసం చేస్తున్నారని ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పన్ను చెల్లించమని కమిషనర్, ఇతర అధికారులు ఎవరికీ నేరుగా ఫోన్ చేయరని, ఫోన్ పే, స్కానర్ కు డబ్బులు పంపమని చెప్పే అవకాశం లేదన్నారు. కానీ నగరపాలక పరిధిలో పలువురు ఆస్తి పన్ను చెల్లింపుదారులకు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని చెప్పి.. ఫోన్ పే ద్వారా పన్నులు చెల్లించాలని అడుగుతున్నారని చెప్పారు. 70137 98610 నెంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ విషయంపై పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇలాంటి ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, డబ్బులు చెల్లించవద్దన్నారు. ఫేక్ ఫోన్ కాల్స్‌పై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పన్నుచెల్లింపు దారులు ఏమైనా సందేహాలు ఉన్నా, పన్నులు చెల్లించాలన్నా నేరుగా నగరపాలక కార్యాలయంలోని పురసేవ కేంద్రం, సీడీఎంఏ వెబ్ సైట్, వార్డుసచివాలయ పరిధిలో అడ్మిన్ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని ఆవలకొండ కండ్రిగ దళితవాడ చర్చి వద్ద వర్షం పడితే చాలు నీరు రోడ్లపై చేరి చెరువును తలపిస్తున్నాయి. మురుగు కాలువల్లో నీరు పోయే మార్గం లేకపోవడంతో రోడ్డుపై నిలిచి గుంతలమయంగా మారుతున్నాయి. నీరు నిండిన గుంతల్లో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డుపై చిత్తూరుకు మండల కేంద్రమైన గంగాధర నెల్లూరు ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రోడ్డుపై నీరు నిలవడంతో మధ్యలో గుంత ఉండేది వాహనదారులకు తెలియక చాలా మంది వాహనదారులకు ఆ గుంతల్లో పడి గాయాలపాలైన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయడంతోపాటు కాలువలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.



దళితవాడ చర్చి వద్ద రోడ్డుపై నిలిచి ఉన్న నీళ్లు

గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డివైడర్ల మధ్య మొక్కల నాటి పచ్చదనం పెంచి చక్కగా నిర్వహణ చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య స్మార్ట్ సిటీ అధికారులు, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులతో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గరుడ వారధి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాజెక్ట పురోగతిని ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి రోడ్ల నిర్వహణ బాగా ఉండాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గరుడవారధి కింద డివైడర్ల మధ్య, కూడళ్లలో పచ్చదనం పెంచేలా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

వైసీపీ తప్పులకు

త్వరలోనే లెక్కలు సరిచేస్తాం: ఎమ్మెల్సీ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -కుప్పం: వైసిపి తప్పులకు త్వరలోనే కూటమి ప్రభుత్వం లెక్కలు సరి చేస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం హెచ్చరించారు. నకిలీ మద్యం విషయంలో వైసీపీ వాళ్లు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వైసీపీ హాయంలో సొంతంగా మద్యం బాండ్లు పెట్టి లిక్కర్ ఫ్యాక్టరీ యజమానులను భయపెట్టి తమ బినామీల ద్వారా కల్తీ మద్యం తయారుచేసి మద్యం వ్యాపారాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి నేడు కల్తీ మద్యం విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 15 రూపాయలకు మద్యం తయారు చేయించి దాన్ని 200 నుండి 250 వరకు అమ్మి దండుకున్నారని.. కల్తీ మద్యం కారణంగా 30 వేలమంది చనిపోగా 35 లక్షల మందికి పైగా ఆసుపత్రి పాలై రోడ్డున పడ్డారని ఆరోపించారు. ఏపీలో కల్తీ మద్యం అరకట్టేందుకు కూటమి ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తరఫున ఎక్సైజ్ సురక్ష అనే ఆప్ ను ప్రారంభించడం జరిగిందని మద్యం కొనుగోలుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కల్తీ మద్య ఒరిజినల్ మద్యమా అనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని 2029 లో సైతం కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, రామచంద్ర, వెంకటేష్, మున్సిపల్, అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మండలల అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, నాయకులు డాక్టర్ వెంకటేష్, వాసు, మణి తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం పాపం వైసీపీ ప్రభుత్వానిదే..

ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో కల్తీ మద్యం పాపం నాటి వైసీపీ ప్రభుత్వానిదేనని, ఐదేళ్లు కల్తీ మద్యం మాఫియా నడిపి.. వేలకోట్ల దోచుకుని.. ఇప్పుడు ఏమీ తెలియనట్లు కూటమి ప్రభుత్వంపై నిందల మోపుతున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విమర్శించారు. గురువారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ తయారు చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జనార్ధన్‌రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడం, జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రం ఆచూకీని ఎక్సైజ్ పోలీసులకు ఫోన్‌చేసి చెప్పడం వంటివి పరిశీలిస్తే కుట్ర జరుగుతోందని తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నిటిని గుప్పెట్లో పెట్టుకుని జే బ్రాండ్ మాత్రమే తయారు చేశారని, ఈ బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్నారు. వేల మంది ప్రాణాలు కోల్పోగా, లక్షల మంది అనారోగ్యం పాలైన విషయం ప్రజలకు తెలుసన్నారు. ఎక్కడో.. ఎవరో తప్పు చేస్తే.. దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని.. పోలీసు విచారణలో వైసీపీ నాటకాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. కల్తీ మద్యం విషయంలో కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, సంఘటన జరిగిన వెంటనే తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టే దిశగా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందని, వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను తీసుకొచ్చినట్టు చెప్పారు. ఈ యాప్ ద్వారా మద్యం ఒరిజినల్లా, నకిలీనా అని గుర్తించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన మద్యం పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పిఎఫ్ సమస్యల పరిష్కారానికి చర్యలు: జెడ్‌పి సీఈవో

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉద్యోగులకు, ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన అన్ని రకాల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం జిల్లా పరిషత్ సీఈఓను కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులు ఉపాధ్యాయులు నెలలు గడుస్తున్నప్పటికీ, తమ పిఎఫ్ ఖాతాల నుంచి తుది మొత్తాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి సేవ చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ జీతాల నుంచి పొదుపు చేసుకున్న ప్రావిడెంట్ ఫండ్ మొత్తాల కోసం కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పిఎఫ్ మిస్సింగ్ క్రెడిట్స్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పిఎఫ్ రుణాల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. అకాల మరణం పొందిన ఇన్ సర్వీస్ టీచర్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. డీఎస్సీ 2025 ద్వారా ఎంపికైన గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఇతర శాఖల ఉద్యోగులను చేసి, వారి పాత సర్వీసు రిజిస్టర్ లను కొనసాగించుకోవడానికి సహకరించాలని కోరారు. ఎస్టియు నాయకులు లక్ష్మీపతి, అమర్నాథ్ రెడ్డి, గుణశేఖర్, బాలచంద్రారెడ్డి, వాసు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఎస్టీయు నాయకులు

ఎపిఎస్పిడిసిఎల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్

ఎఈ, డిప్యూటీ ఈఈల సస్పెన్షన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో, గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. మల్లికార్జున, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శంకరయ్యలను సస్పెండ్ చేస్తూ ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు డిస్ట్రిక్ట్ స్టోర్స్‌లో విద్యుత్ పరికరాలకు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వారిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారని, అదేవిధంగా ఈ అంశంపై వివరణ కోరుతూ నెల్లూరు సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/టెక్నికల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. బాలచంద్రకు షోకాజ్ నోటీసును జారీ చేసినట్లు పేర్కొన్నారు.

నేడు డబుల్ మర్డర్ కేసులు తుది తీర్పు

శాంతి భద్రతల కోసం 30 యాక్ట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

2015 నవంబర్ 17వ తేదీ నగరపాలక సంస్థ కార్యాలయంలో నాటి నగర మేయర్ కటారి అనురాధ, ఆమె భర్త కటారి మోహన్ జంటహత్య కేసులో తుది తీర్పు శుక్రవారం జిల్లా నాలుగవ అదనపు కోర్టు న్యాయమూర్తి వెలువరించనున్నారు. రాష్ట్రంలో సంచలనం రేపిన డబుల్ మర్డర్ కేసు తుది తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో జిల్లా కోర్టు ఆవరణంలో పోలీసు భద్రత పెంచారు. కోర్టు సిబ్బందిని మినహా ఇతరులను ఎవ్వరిని కోర్టు ఆవరణంలోకి అనుమతి లేదంటూ జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. తీర్పు వెలువడనున్న నేపథ్యంలో పోలీసులు విస్తృత భద్రతా పరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జిల్లా కోర్టు పరిసరాల్లో పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉంది. కాబట్టి ఎవరూ గుంపులుగా చేరడం, తిరగడం కఠినంగా నిషేధించబడింది. ప్రజలందరూ పోలీసులతో సహకరించి శాంతి భద్రతలు కాపాడడంలో భాగస్వాములు కావాలని చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్ కోరారు.

26న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండలం చెక్కు నత్తంగ్రామంలో ఈనెల 26న కుప్పం శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ సుధీర్ తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మణి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరంలో వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా శస్త్ర చికిత్సలు చేయాల్సివస్తే ఎన్టీఆర్ వైద్యసేవ, ఎంప్లాయిస్ హెల్త్‌స్కీం ద్వారా కుప్పం శ్రీప్రియ నర్సింగ్ హోమ్‌లో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. 26వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే వైద్య శిబిరంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అవినీతి పెరగడంతోనే విద్యుత్ భారాలు

- రిటైర్డ్ అడిషనల్ డీజీ ఏబి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : విద్యుత్ సంస్థల్లో అవినీతి భారీగా పెరిగిపోవడం వల్లనే వినియోగదారులకు భారాలు తప్పడం లేదని రిటైర్డ్ అడిషనల్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో జరిగిన భారీ అవినీతిపై విచారణ చేపట్టాలని కోరుతూ గురువారం ఆయన ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతాటికి వినతి పత్రం అందజేశారు. తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో సీఎండిని కలిసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ రంగం ప్రతి ఒక్కరిని టచ్ చేస్తుందని, ఇందులో తప్పు జరిగితే ఆ భారం ప్రజలపై ప్రభావం చూపుతుందన్నారు. ఏపీఎస్పీడీసీఎల్‌ను పాలన సౌలభ్యం కోసం మూడు డిస్కమ్ లుగా విభజించారని, కానీ విభజన తర్వాత అవినీతి పెరిగిపోయిందన్నారు. డిస్కమ్‌లలో అవినీతి తగ్గిస్తేనే విద్యుత్ చార్జీలు తగ్గుతాయన్నారు. ప్రణాళికా లోపం, పారదర్శకత లోపం వల్ల రూ.40 వేలు కోట్లకు పైగా అవినీతి జరిగిందని, ఈ భారం ప్రజలపై పడిందని, వారు ఇప్పుడు కట్టకపోయినా మరో ఐదేళ్ల తర్వాత అయినా తప్పక కట్టాల్సిందేనన్నారు. ఏపీఎస్పీడీసీఎల్‌లో అవినీతి సీఎండి సంతోష్ రావు హయాంలో తీవ్రమైందన్నారు. ఆర్టిఐ ద్వారా సమాచార ఇవ్వాలని డజన్లకొద్దీ అర్జీలు పెట్టిన స్పందన లేదన్నారు. ఎలాగోలా తమ కొన్ని ఆధారాలు సేకరించి వాటిని ప్రజల ముందుకు పెట్టామని, దీని ద్వారా గత సీఎండిని ప్రభుత్వం బదిలీ చేయడంతో తాత్కాలిక ఉపశమనం కలిగిందన్నారు. పూర్తి విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి విచారణ కోరుతూ సీఎండీ శివశంకర్‌కు విన్నవించామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. శుక్రవారం తిరుపతి నగరంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ముందు ఈ అవినీతి బాగోతాన్ని పై చర్చ నడుపుతామన్నారు. సెంటర్ ఫర్ లిబర్టీ వ్యవస్థాపకులు ఏ.చక్రవర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ పరికరాల్లో జరిగిన అవినీతిని వెలికి తీసి, దానిపై విచారణ చేపట్టాలని కోరుతూ ఎస్పీడీసీఎల్ సీఎండీని కలిసి వినతిపత్రం సమర్పించామన్నారు. దీనిపై ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో చర్చ వేదికలు నిర్వహిస్తామని తెలిపారు.

జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలిగా విజయ

నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న విజయ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలానికి చెందిన గడ్డురు విజయ భారతదేశ జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మానవ హక్కుల ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎలాంటి వివక్షత లేకుండా ఆమె అందరి మానవ హక్కులను పరిరక్షించి, ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆమె ప్రతిజ్ఞ చేశారు. కమిషన్ సెక్రటరీ జనరల్ దేవేంద్ర కుమార్ సింగ్ ధృవీకరించిన ఈ సర్టిఫికెట్‌ను జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలిగా జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు నాగరాజు చేతుల మీదుగా గడ్డురు విజయ స్వీకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 'మానవ హక్కుల పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయడం సామాజిక చైతన్యానికి సంకేతం' అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, మానవ్ అధికార్ భవన్, న్యూఢిల్లీ నుండి జారీ చేసిన ఈ ధృవపత్రం ద్వారా గడ్డురు విజయ మానవ హక్కుల సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొననున్నట్లు తెలిపారు.

గ్రామస్తుల సహకారం
రోడ్డుకు మరమ్మతులు

రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని మారేపల్లి యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఆర్ అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు చేశారు. వెదురు కుప్పం మండలం మారేపల్లి సమీపంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు పైకి చేరుకున్న మట్టి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరం గా మారింది. దీన్ని గమనించిన మారేపల్లి యూత్, గ్రామస్తులు కలిసి జెసిపి సాయంతో రోడ్డుకు మరమ్మతులు చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో జివిఎస్‌వి ప్రసాద్

ప్రత్యేక దృష్టిసారించాలి

పారిశుధ్యం, తాగునీటిపై కార్యదర్శిలకు ఎంపీడీవో ఆదేశం

ప్రజాశక్తి -సోమల: మండల పరిధిలోని పంచాయతీ సంబంధిత గ్రామాలలో పారిశుధ్యం, ప్రజలకు తాగునీటి సౌకర్యం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీడీవో జివిఎస్‌వి ప్రసాద్ కోరారు. గురువారం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం సమావేశం నిర్వహించి పాఠశాల విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్, గృహ నిర్మాణాలు, మండలానికి మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణంలో వేగవంతం, అభ కార్డ్స్ అప్‌డేట్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష పాల్గొన్నారు.

రేపు ఉద్యోగుల సమస్యలపై సమావేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఈనెల 25వ తేదీ శనివారం జిల్లా కేంద్రమైన చిత్తూరులోని ఎన్జీవో హోంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎన్జీవో హోంలో తాలూకా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ రాఘవులు మాట్లాడుతూ 25వ తేదీ నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ పాల్గొంటారని తెలిపారు. జిల్లా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళా ఉద్యోగులు, పెన్షనర్లు తప్పనిసరిగా పై సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఆలయానికి విరాళం అందిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ఆలయానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- శాంతిపురం: రాళ్ళబూదుగూరులో శ్రీ కోదండ రామస్వామి ఆలయం పునర్నిర్మాణానికి ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ కోసం వచ్చానన్నారు. పక్కనే ఉన్న చిన్నారిదొడ్డి పంచాయతీ కొండతిప్పనపల్లి గ్రామంలో భక్తులు సహ కారంతో శంకరప్ప నూతనంగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నిర్మాణం చేపడుతుండగా దేవాలయాన్ని సందర్శించి ఈ దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని కోరారు. అప్పుడు ఎమ్మెల్సీ కంచెల శ్రీకాంత్ ఒక లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందిస్తానని తెలిపారు. శాంతిపురం మండల నాయకుల సమక్షంలో దేవాలయ ధర్మకర్త శంకరప్ప చేతికి లక్ష రూపాయలు ఆలయ అభివృద్ధికి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, శాంతిపురం మండల టిడిపి నాయకులు ఉదయ్ కుమార్, విశ్వనాథ్, ఆర్ఎస్ మనీ, చంద్ర, నాగరాజు, లోకేష్, బాలసుబ్రహ్మణ్యం పలువురు నాయకులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిల్వలపై తనిఖీ

150 కేజీల ప్లాస్టిక్ కవర్లు సీజ్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో గిరింపేటలోని ప్లాస్టిక్ కవర్ల నిల్వ గోదాంపై నగర పాలక సంస్థ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు... గురువారం ఎంహెచ్‌వో డాక్టరు లోకేష్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగం అధికారులు గిరింపేట పగడమాను వీధిలోని ప్లాస్టిక్ గోదాంపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. నిషేధించిన సుమారు 150 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను గుర్తించి సీజ్ చేశారు. రూ.5వేలు అపరాధ రుసుం విధించారు. ఈ కార్యక్ర మంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పా ల్గొన్నారు.

ప్లాస్టిక్ నిల్వలపై దాడులు నిర్వహిస్తున్న అధికారులు

చెక్కుల పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- సోమల: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎఎంసి చైర్మన్ శ్రీనివాసు లు నాయు డు గురువారం పంపిణీ చేశారు. పొదల కుంట పల్లికి చెందిన బాబు రావుకు ఒక లక్ష 13వేల936 రూపాయలు, సూరయ్య గారి పల్లి భాస్కర్‌కు 1,8100 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

ఆధార్ స్పెషల్ క్యాంపులు ప్రారంభం

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని నాలుగు పాఠశాలల్లో విద్యార్థులకు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎంఈఓలు పోకల తాతయ్య, సిద్ధరామయ్య తెలిపారు. ఆధార్ క్యాంపుల నిర్వహణపై ఎంఈవోలు, అధికారులతో ఎంపిడివో గురువారం సమావేశం నిర్వహించారు. మండలంలోని అక్షర ప్రాథమికోన్నత పాఠశాల, ఎల్లంకి వారి పల్లి, శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కల్లూరు, జయకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కల్లూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రపాపిరెడ్డి గారి పల్లిలో స్పెషల్ ఆధార్ క్యాంపులను గురువారం ప్రారంభమయ్యాయని ఈనెల 30వ తేదీ వరకు ఈ క్యాంపులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఆధార్ క్యాంపులో ఐదు సంవత్సరాల వయసు నుండి 15 సంవత్స రాల మధ్య వయసు కలిగిన విద్యార్థులు, ఇంతవరకు బయో మెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయని పిల్లలకు ఈ క్యాంపులు ఉపయోగపడుతాయన్నారు. ఈ అప్‌డేట్ ద్వారా విద్యార్థులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని భవిష్యత్తు లో పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుం దని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూర్తి సమాచారం సేకరించాలి: ఎస్ఐ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అనుమానితుల పూర్తి సమాచారం సేకరించాలని ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని వివిధ లాడ్జిలలో గురువారం తనిఖీలు నిర్వహించారు. లాడ్జిల్లో అద్దెకు తీసుకుంటున్న వారి పూర్తి సమాచారం సేకరించాలని వారి చిరునామా, వారు ఏ పని కోసం మండల కేంద్రానికి వచ్చారు? అంటి పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. అనుమానం వచ్చిన వారిపై నిఘా ఉంచి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కానిస్టేబులు రమేష్ పాల్గొన్నారు.

ఎద్దుల సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జోకుపాలెం వీధిలో అడ్డంగా కట్టివేసిన ఎద్దుల సమస్యకు పరిష్కార చర్యలు తీసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వీధి మధ్యలో భారీ ఎద్దులను కట్టివేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై బాధితులు పోలీసు అధికారులను ఆశ్రయించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు కలసి(సైట్)కు వెళ్లి విచారణ జరిపారు. ఎద్దు యజమానురాలు పిలిపించి అక్కడి నుండి ఎద్దులను ఖాళీ చేయాలని ఆదేశించారు. దీనికి ఆమె అంగీకరించి, మూడు రోజుల లోపు ఎద్దులను తరలిస్తానని రాత పూర్వక హామీ ఇచ్చినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలో భరణి రాజేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలానికి అనుమతులు: కమిషనర్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పట్టణంలోని గుడియాత్తం రోడ్డులోని వివాదాస్పద స్థలానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అయితే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మరింత నిశితంగా పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి చర్యలు తీసుకో వాలని స్థానికులు మున్సిప ల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని గంటాఊరు, బోరెడ్డిపల్లి కాలనీలతో పాటు జాతీయ రహదారి తదితర ప్రాంతాలలో కొంతమంది అక్ర మార్కులు యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిం చుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టారని ఫిర్యాదులో పేర్కొ న్నారు. ఇక ప్రభుత్వ స్థలాలను కలిపేసుకుని కొంతమంది అక్రమార్కులు అక్రమంగా లేఔట్లను వేసి అమ్మి సొమ్ము చేసు కున్నారని తెలిపారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాపాడాలని అక్రమ కట్టడాలను తొలగించాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో స్థానికులు పార్థ, శీను, మూర్తి, కిరణ్, చందు, మురళి ఉన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు బైరెడ్డిపల్లి విద్యార్థినులు

రాష్ట్ర తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: పుత్తూరు జీహెచ్ఎస్ హైస్కూలులో నిర్వహించిన అండర్-19 బాలికల తైక్వాండో పోటీలలో బైరెడ్డిపల్లి మండల విద్యార్థినులు అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 40 కేజీల విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లి ఇంటర్ విద్యార్థిని ఆర్ చందన, 42 కేజీల విభాగంలో ఇంటర్ విద్యార్థిని బి రోహిణి కేజీబీవీ బైరెడ్డిపల్లి విజేతలుగా నిలిచారు. 55, 59, 63 కేజీల విభాగాలలో ఎస్ లహరి ఇంటర్, కేజీబీవీ, విఎస్ కుసుమ 10వ తరగతి, కేజీబీవీ, ఎం హర్షిత ఇంటర్, కేజీబీవీలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వరూప, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత విద్యార్థి నులను అభినందిస్తూ వారు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి జిల్లా పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు ఈ నెల 26వ తేదీ నుండి 28 వరకు రైల్వేకోడూరులో నిర్వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

శాశ్వత పరిష్కారం చూపాలి: సిపిఎం

వంతెనను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నుండి కురపల్లికి, కురపల్లి కాలనీకి వెళ్లే దారిని, కూలడానికి సిద్ధంగా ఉన్న కౌండిన్య నదిపై వున్న కురపల్లి వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపిడివోకు పలమనేరు సిపిఎం నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. పరిశీలించిన సిపిఎం నాయకులు పలమనేరు ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. కురపల్లి వంతెనను పలమనేరు సిపిఎం కార్యదర్శి గిరిధర గుప్తా మాట్లాడుతూ కుర్రపల్లి గ్రామానికి చెందిన కుర్రపల్లి వద్ద ఉన్న బ్రిడ్జి కూలిపోయే దుస్థితికి చేరుకుందన్నారు. వర్షాలు పడిన ప్రతిసారి నీళ్లు వంతెనపై ప్రవహిస్తున్నాయన్నాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలుగా వర్షాలకు తెగిపోయే ప్రమాదం వుంది. అటువైపు నుండి గ్రామ ప్రజలు, కురపల్లికి చెందినవారు 14వ వార్డుకు చెందిన కాలనీ వాళ్లు, కురపల్లి కాలనీ నివాసులైన మొత్తం 500 కుటుంబాలు ఇదే వంతెన మీద తరచూ వెళ్లి వస్తుంటారు. ఆ వంతెన తెగితే వచ్చి వెళ్లేందుకు , రాకపోకలు సాగించడానికి మరొక దారి లేదు. ఆ బ్రిడ్జి మీద వర్షాలకు బంక మన్ను బాగా పేరుకు పోయింది. అటువైపు వెళ్లి వచ్చే వాహనాలు, పాదచారులు జారిపడి ఆసుపత్రి పాలు అవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ బ్రిడ్జికి శాశ్వతంగా పరిష్కారం చూపాలని, ప్రస్తుతం బ్రిడ్జి మీద నీళ్లు ప్రవహిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేయించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, సంజయ్ శర్మ బాషా, శంకర్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి..

ఎంపీడీవోకు జనసేన నాయకుల వినతి

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల నుండి నంజంపేటకు వెళ్లే మార్గమధ్యంలోని సరస్వతిపురం వద్ద జీడి రేవుల వంకపై తాత్కాలిక, శాశ్వత వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో జివిఎస్ వి ప్రసాద్‌కు జనసేన మండల నాయకులు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల జనసేన అధ్యక్షులు నాగభూషణం రాయల్ మాట్లాడుతూ జీడీ రేవుల వంక ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు ఉధృతి పెరిగి నిర్మించిన తాత్కాలిక మట్టి వంతెన కొట్టుకుపోవడంతో సోమల నుండి ఆరు పంచాయతీలకు దాదాపు 200 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ప్రజలు నిత్యావసర సరుకుల కోసం సోమలకు వెళ్లాలన్నా, వైద్యం చేయించుకోవా లన్నా, కళాశాల, పాఠశాల విద్యార్థు లు పాఠశాలలకు వెళ్లాలన్నా రాక పోకలు స్తంభించడంతో కష్టంగా మారిందన్నారు. తాత్కాలిక వంతెన నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజల సమస్యలు కొంతమేర తొలగిపోతాయని నూతన శాశ్వత వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. గుంతలమయమైన రోడ్డు ను బాగు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.3.4 కోట్లతో సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పునర్నిర్మాణం

ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- రామకుప్పం: టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో కుప్పం నియోజక వర్గంలోని రామకుప్పం మండలంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాన్ని రూ. 3.4 కోట్లతో పునర్నిర్మించనున్నారు. ఇందులో భాగంగా నూతన దేవాలయ నిర్మాణం కోసం గురువారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీ ఎస్ఆర్‌టిసి వైస్ చైర్మన్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యులు శాంతరామ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, చంద్రశేఖర్, జనసేన ఇన్‌ఛార్జి నరేష్, మునస్వామి, పత్రా నారాయణ, , విశ్వనాథ్, సీతాపతి, తదితరులు స్థానిక కూటమి నేతలు, భక్తులు, ప్రజలతో కలిసి భూమి పూజ ఘనంగా నిర్వహించారు. జీర్ణోద్ధరణ దశకు చేరుకున్న చారిత్రాత్మక ఆల యాలను గుర్తించి, వాటి పునర్నిర్మా ణానికి ప్రభుత్వం చేయూత నివ్వటం అభినందనీయమని పలు వురు పేర్కొన్నారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళ నాడు రాష్ట్రాల కూడలి లోని ఈ ఆలయంలో ఏటా జరిగే సోమ వారోత్స వాలకు వేల సంఖ్య లో భక్తులు వస్తుం టారు. ఈ కార్యక్ర మంలో వెంకట రమణ, ఆనంద్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, గుర్రప్ప, చిన్ని కృష్ణ, చలపతి, రామ్మూర్తి, రవిరెడ్డి, నవీన్ ఉన్నారు.

కుక్కను తప్పించబోయి రోడ్డు ప్రమాదం

ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం : ద్విచక్ర వాహనానికి అడ్డంగా కుక్క రావడంతో దాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనం బోల్తా పడి ఇద్దరు గాయపడ్డారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారి మండలంలోని గిడ్డమాకరాజపురం పంచాయతీ గాండ్లపల్లికి చెందిన యువకులు ద్విచక్ర వాహనంపై గురువారం సాయంత్రం చిత్తూరు నుంచి వస్తుండగా రోడ్డుకు అడ్డంగా వచ్చిన కుక్క ను తప్పించబోయి అదుపుతప్పి పడిపోవడంతో ఒకరికి తల తీవ్ర రక్త గాయమైంది. ఇంకొకరికి కాలు విరిగినట్లు సమాచారం . స్థానికులు 108 సాయంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వాళ్లు రిశాంత్ ఇంటర్‌కు చెందిన విద్యార్థి. ఇంకో విద్యార్థి టెండూల్కర్ పుల్లూరుకు చెందిన వ్యక్తి. సమాచారం అందుకున్న శ్రీ రంగరాజపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు అమరవీరులను స్మరించుకుందాం: సీఐ

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : పోలీసు అమరవీరులను స్మరించుకుందామని సీఐ విక్రమ్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ సయ్యద్ మహమ్మద్, అజీజ్ పర్యవేక్షణలో ఆయన బుధవారం పోలీసు అమరవీరులను స్మరించు కుంటూ పట్టణంలోని ఓంశక్తి గుడి సమీపం బైపాస్ సర్కిల్ నుంచి టవర్ క్లాక్ జంక్షన్ వరకు పోలీసులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. టవర్ క్లాక్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 31 వరకు పోలీసు అమరవీరుల దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను తృణపాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళులర్పించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థ బల పడటానికి వారు చూపిన సేవా భావాన్ని స్మరించుకోవడమే ఈ దినోత్సవ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ నాయక్, సిబ్బంది, మహిళా పోలీస్‌లు, సాంఘిక సంక్షేమ హాస్టల్‌లోని విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి పంచాయతీ కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి -శాంతిపురం: మండల పరిధిలోని చెంగుబళ్ళ, కొనేరుకుప్పం పంచాయతీలకు వైసిపి కమిటీలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఓదన్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీల్లో కమిటీ మెంబర్లు కీలకమన్నారు. ఈ పంచాయతీ కమిటీ.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతూ పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టు కుంటుందని మండల పార్టీ కన్వీనర్ దండపాణి అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయతీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ కొండంత అండ అని, కార్యకర్తలకు బీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు అందిస్తా మన్నారు. కోనేరు కుప్పం పంచాయతీ వైసిపి అధ్యక్షుడిగా అప్పిరెడ్డిను, చెంగుబల్ల పంచాయతీ వైసిపి అధ్యక్షుడిగా పిల్లప్ప గారి సుబ్రహ్మణ్యం ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో,మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి చెంగప్ప, సర్పంచ్ భాస్కర్, రామకృష్ణ రెడ్డి,మురళీమోహన్ రెడ్డి,చలపతి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

108 మేనేజర్‌పై లైంగిక వేధింపుల కేసు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 108 మేనేజర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ 108 అంబులెన్స్ సర్వీస్ ఇఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)గా పనిచేస్తున్న అనసూయ స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూ టౌన్ పోలీసులు 108 మేనేజర్ బి మోహన్ బాబు పైక్రైమ్ నం. 145/2025 సెక్షన్: 351(2), 79 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. చిత్తూరు పట్టణంలోని 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఇఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్)గా పనిచేస్తున్నారు. ఇందులో 108 అంబులెన్స్ వాహనాల జిల్లా మేనేజర్‌గా పనిచేస్తున్న నిందితుడు బి మోహన్ బాబు, ఆమె ఒంటరిగా విధుల్లో ఉన్నప్పుడల్లా ఆమెను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా, అనుచితంగా ప్రవర్తించాడు. నిందితుడు ప్రధాన కార్యా లయం ద్వారా ఫిర్యాదుదారుడిని ఉద్యోగం నుండి తొలగించడానికి ప్రయత్నించాడు. అంతేకాకుండా, ఫిర్యాదుదారుని పిజిఆర్ఎస్ ముందు పిటిషన్ దాఖలు చేశారు. ఆమె పిటిషన్ ఆధారంగా శుక్రవారం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆటో, జీప్ ఢీ

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -సోమల: ఆటో, జీపు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. మండల కేంద్రమైన సోమల నుండి తిరుపతి వైపు వెళ్లే మార్గంలో కణం మామిడి తోట సమీపంలో ఆటో బొలోరో వాహనం వద్ద ఆటోను జీపు ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ బోయ కొండ, భార్య జయసుధ, బొలెరో వాహనం డ్రైవర్ మోహన్ గాయపడ్డారు. వారిని సమీపంలోని గ్రామస్తులు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. సోమల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

ఉల్లిపాయల లారీ బోల్తా

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : మండలంలోని సాయి దివ్యధామం సమీపం జాతీయ రహదారిపై ఉల్లిపాయల లారీ బుధవారం వేకువజామున బోల్తా పడింది. ఆల్లగడ్డ నుంచి చెన్నైకి ఉల్లిపాయల లోడ్డుతో వెళుతున్న ఈ లారీ వేగంగా వెళుతున్న సమయంలో టైరు పగలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు డ్రైవరుకు ఎలాంటి గాయాలు కాలేదు.

అంతర్జాతీయ జర్నల్‌లో విద్యార్థుల పరిశోధన వ్యాసం

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాసిన పరిశోధన వ్యాసం అంతర్జాతీయ జర్నల్ 'వరల్డ్ జర్నల్ ఆఫ్ ఫార్మస్యూటికల్ రీసెర్చ్' వాల్యూమ్ 14, ఇష్యూ 20లో ప్రచురించడం కళాశాలకు, నగరి ప్రాంతానికే గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించేలా పరిశోధన వ్యాసం రాసిన విద్యార్థులు జెన్నిష్ కుమార్, కీర్తి, గాయత్రి, రిషిత, ధనలక్ష్మిలను బుధవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు "ప్రమోటింగ్ కమ్యూనిటీ హెల్త్ అవేర్‌నెస్ త్రూ స్టూడెంట్ లెడ్ స్క్రీనింగ్ క్యాంప్: ఎ కేస్ స్టడీ ఫ్రమ్ గవర్నమెంట్ డిగ్రీకాలేజ్(ఎ), నగరి' పేరిట పరిశోధన గ్రంథం రాశానన్నారు. దీన్ని ఈ నెల 16వ తేదీన వచ్చిన అంతర్జాతీయ జర్నల్ అయిన 'వరల్డ్ జర్నల్ ఆఫ్ ఫార్మస్యూటికల్ రీసెర్చ్' లో ప్రచురితమైందని తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శకురాలైన డాక్టర్ జి. స్వాతిని ప్రశంసించారు.

నేడు సదుం మండల సమావేశం

ప్రజాశక్తి -సోమల (సదుం): సదుం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మాధవి అధ్యక్షతన శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధారాణి గురువారం తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబ ర్లు అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ తప్పక హాజరు కావాలని అజెండా ప్రకారం సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

తాగునీటి నాణ్యత పరిశీలించాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి- శాంతిపురం: తాగునీటి నాణ్యతను పరిశీలించాలని ఎంపిడివో ఎపిఆర్ కుమార్ పేర్కొన్నారు. మొరసనపల్లి గ్రామ పంచాయతీ నారసింహపల్లి గ్రామంలో గురువారం ఎంపిడివో ఎపిఆర్ కుమార్ పర్యటించి ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యత ప్రమాణాలు పరిశీలిం చారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున తాగునీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి నీటిని సరఫరా చేసేటప్పుడు సచివాలయం అందుబాటులో ఉన్న ఎఫ్ టి కే కిట్ ద్వారా నీటిలోని పీహెచ్, ఆల్కనిటి, కఠినత్వం, క్లోరైడ్స్, నైట్రేట్స్, క్లోరిన్, ఫ్లోరైడ్ టీడీఎస్‌లను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలని సచివాలయంలోని ఏ. ఎన్.యంలు, ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతి కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ ఇంజినీరింగ్ సహాయకులు టిడిపి లీడర్లు ఏఎన్‌యం, ఆరోగ్య సిబ్బంది, ఫీల్డు అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలి: ఎమ్మెల్సీ



ప్రజాశక్తి -కుప్పం: కుప్పం నియోజకవర్గంలో ఆలయాల పునర్నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం, టిటిడి ఆధ్వర్యంలో నిధులను కేటాయించిందని ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆలయాల పునర్నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ పరమైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒకటి రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని తహశీల్దారులను ఆదేశించారు. కుప్పం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నియోజక వర్గ పరిధిలోని రెవెన్యూ, దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నేతలతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్, కోర్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏపీఐఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, జనసేన నేత నరేష్, రెస్కో డైరెక్టర్ తులసి నాథ్,నాలుగు మండలాల అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రామచంద్ర పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) CHITTOOR
I.A. No. 45 of 2021
O.S.No. 45 of 2015
Between:
K.Perumal ...**Petitioner/ Plaintiff**
And:
M.Munaswamy Naicker (died) & others
...**Respondents & Defendants**
Notice the Respondents/Defendant No.9 to 11
To
R9) Smt R.Santha w/o Late M.Ramu, Hindu, aged about 43 years, House-wife,
R10) Minor R.Deepak s/o Late M.Ramu, aged about 15 years,
R11) Minor R.Jannu d/o Late M.Ramu, aged about 13 years
R.10 & R.11 are minors represented by their Mother and natural guardian Smt R.Santha (R9) and they are residing at Thenabanda Village, Chittoor Town and District A.P.
Take notice that the above petitions I.A.No.45 of 2021 & O.S.No.45 of 2015 the amendment petition stands posted to 27-10-2025 at 10-30 a.m. for your notice and appearance before the above Court. Therefore at you are at liberty to appear either in person or through an Advocate before the above Court on 27-10-2025 at 10-30 A.M. and raise objections if any, failing which the matter will be decided according to law.
Place: Chittoor, Date: 23-10-2025
(G.VASANTHA KUMAR)
Advocate for Petitioner/Plaintiff
Cell: 9440842465

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయం ప్రాంతీయ ఆసుపత్రి, పలమనేరు
టెండర్ ప్రకటన - క్యాంటీన్ నిర్వహణకు ఆసక్తి పత్రాలు
ప్రాంతీయ ఆసుపత్రి, పలమనేరు పరిధిలో రోగులు మరియు వారి బంధువుల కోసం శుభ్రతతో కూడిన, తక్కువ ధరలో ఆహారం మరియు పానీయాలు అందించుటకై క్యాంటీన్ నిర్వహణకు ఆసక్తిగల వ్యక్తులు, మహిళా సంఘాలు లేదా సంస్థల నుండి ఆసక్తి పత్రాలు కోరబడుచున్నవి. వివరాలు మరియు దరఖాస్తు నమూనాలు కార్యాలయంలో పని వేళల్లో Rs. 500/- (ఐదు వందల రూపాయలు) చెల్లించి పొందవచ్చు. అప్లికేషన్ పొందుటకు చివరి తేది 1.11.2025 సాయంత్రం 5:00 గంIIలకు పూర్తి చేసిన దరఖాస్తులు 4.11.2025 సాయంత్రం 5:00 గంIIలకు లోపు సమర్పించాలి.
మెడికల్ సూపరింటెండెంట్
ప్రాంతీయ ఆసుపత్రి, పలమనేరు

EXPRESSION OF INTEREST (EOI) NOTICE
The Kuppam Area Development Authority (KADA) invites Expression of Interest (EOI) from eligible vendors for setting up, operating, and maintaining a make-shift refreshments café in the proposed Food Square, located opposite the Kuppam Flower Market.
Details of the Proposal:
- Space Available: 10 ft × 10 ft
- Operation & Maintenance (O&M) Period: 5 Years
Deployment Timeline: Within 7 days from the date of acceptance by KADA
Interested vendors are requested to submit their proposals along with a business profile and relevant experience to:
The Project Director, Kuppam Area Development Authority (KADA), Kuppam, Chittoor District, Andhra Pradesh.
Email: recruitmentkada@gmail.com

IN THE COURT OF THE PRINCIPLE CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.No: 601/2023
Between
Canara Bank, Mangasamudram branch, rep. by its Branch Manager ...Plaintiff
And
T.Yasodamma ...Defendant.
SUIT SUMMONS TO THE DEFENDANT.
To
T.Yasodamma W/o T.Jagannadam, Hindu, 71 years, Agricultur & business, resident of old D.No: 2-93, present new D.No:148, Besides Srirama temple,Obanapalle, Chittoor mandal & district
Madam,
Please take notice that the above suit is filed against you for recovery of suit amount and the said matter is posted for your appearance on **24-11-2025** before the said Court. Please be present on **24-11-2025 at 10-30 a.m.**, before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.
Sd/- **V.LOKANADHA NAIDU,**
Advocate for Plaintiff
Chittoor,19-10-2025

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR.
O.S.No. 39 of 2025
Between:
S.Kamala ...Plaintiff
And:
T.Murugesh ...Defendant
SUMMONS TO DEFENDANT
To
T.Murugesh S/O T.Srinivasulu, C/O Markonda Naidu, Vaddivanicheruvu Village, Mahasamudram Post, Bangarupalyam Mandal, Chittoor District (A.P.).
Sir,
Please take summons that the above suit filed by the plaintiff against you for recovery of money stands posted to **25-11-2025** for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by **10-30 A.M. on 25-11-2025** and file your written statement in the suit if any in the above matter without fail, otherwise, the above matter will be decided ex-parte.
Sd/- **U.SESHADRI NAIDU**
Advocate for Plaintiff
Chittoor, 22-10-2025